శ్మశాన వాటిక పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాత

శ్మశానవాటిక పనులు పూర్తి చేయాలి

వనస్థలిపురం, ఫిబ్రవరి 23 : నందనవనం శ్మశానవాటిక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ఏఈ హేమ నాయక్‌తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతా లోపాలు ఉంటే సహించేది లేదన్నారు. స్థానిక ప్రజలు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి

కందుకూరు. ఫిబ్రవరి 23 : బాండ్ పేపర్లను అధిక రేట్లకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వినియోగ దారుల సంఘం కన్వీనర్ తాళ్ల అంజయ్య తెలిపారు. బాండ్ పేపర్లను విక్రయిస్తున్న వారు రూ.100లను రూ,130లకు, రూ. 200లను రూ. 240లకు విక్రయిస్తున్నారని ఈ విషయంలో విక్రయ దారులను ప్రశ్నిస్తే తాము అధికారులకు కూడా ముట్ట జెప్పాల్సి వస్తుందని సమాధానాలు చెబుతున్నారని పేర్కొన్నారు. విక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

సైదాబాద్, ఫిబ్రవరి 23 : సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల సూచించారు. శుక్రవారం పాతబస్తీ ఫంజేషాలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరికీ పథకాలను అందించటానికి తాను తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. సైదాబాద్, అంబర్‌పేట మండలాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు 34 షాదీ ముబారక్ , 41 కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్, అంబర్‌పేట మండలాలకు రెవెన్యూ అధికారులు, ఎంఐఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు కల్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

సైకాలజీలో రేణుకకు పీహెచ్‌డీ పట్టా

వనస్థలిపురం, ఫిబ్రవరి 23 : ఓయూలో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎల్బీనగర్‌కు చెందిన డాక్టర్ రేణుక పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. సైకాలజీ డిపార్ట్‌మెంట్‌లో ఎఫెక్ట్ ఆఫ్ కౌన్సెలింగ్ ఆఫ్ బిహేవియర్ ప్రాబ్లమ్ లెవెల్ అనే అంశంపైన ఆమె పరిశోధన చేశారు. ఆమె ఇప్పటికే రాష్ట్ర ఎక్సైజ్ శాఖలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలను చూసుకుంటూ పీహెచ్‌డీ పూర్తి చేయడంపై పలువురు అభినందిస్తున్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎస్సీ కరుణాకర్‌బాబు

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగొద్దు

ఆర్కేపురం, ఫిబ్రవరి 23 : రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండటానికి, వేసవి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎస్సీ కరుణాకర్‌బాబు ఆధ్వర్యంలో గురువారం ఎల్బీనగర్ సబ్ డివిజన్ పరిధిలోని సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌బాబు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్‌ను ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా సరఫరా చేయడంలో అధికారులతో పాటు సిబ్బంది పర్యవేక్షణ నిరంతరంగా కొనసాగించాలని, ఏ మాత్రం అలసత్వం వహించరాదని తెలిపారు. విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు సకాలంలో స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు, సరైన ప్రణాళికలు రూపొందించడానికి, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కరెంటు సరఫరాలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఏఈలపై ఉందన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు అధికారులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా వారి పరిధిలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ డీఈ రామకృష్ణ, ఏడీఈ ప్రభాకర్, ఏఈలు వేణుగోపాల్‌చారి, ఉదయ్, నవీన్, అలీ తదితరులు ఉన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఉత్సవ మూర్తుల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

కందుకూరు. ఫిబ్రవరి 23 : మండల పరిధిలోని పులిమామిడిలో గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉత్సవ మూర్తులను గ్రామం నుంచి దేవాలయం వరకు గ్రామ పెద్దలందరూ కలిసి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అనంతరం స్వామి వారికి మహా సంప్రోక్షణ, పంచామృత, సప్త నదీ జలాలతో వేద పండితుల చేత అభిషేకం మహాగణపతి, నవగ్రహ లక్ష్మీ, హోమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్ శర్మ, రాజశేఖరశర్మ, ఆనేగౌని పాండుగౌడ్ పాల్గొన్నారు.

దశలవారీగా కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

సిరిహిల్స్‌కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 23: మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి సిరిహిల్స్ కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పర్యటించి అక్కడి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. యూజీడీ పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, పార్కు స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్‌కు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ దశలవారీగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రవీందర్‌రెడ్డి, మురళీ, సర్వేశ్వర్‌చారి, శంకర్‌గౌడ్, బాల్‌రెడ్డి, చంద్రం, నాయకులు ఎల్లారెడ్డి, ప్రవీణ్‌గౌడ్, కోటయ్య, రమేశ్‌చారి, శ్రీధర్‌గౌడ్, సాయిరాంగౌడ్, కడారి యాదగిరి యాదవ్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

సంత్ గాడ్గేబాబాకు ఘన నివాళి

సంత్ గాడ్గేబాబా జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

మన్సూరాబాద్, ఫిబ్రవరి 23: స్వచ్ఛ భారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గేబాబా 149వ జయంతిని శుక్రవారం తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దవూర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ పరిధి సాయినగర్‌కాలనీలో నిర్వహించారు. బీఎన్‌రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ముఖ్య అతిథిగా హాజరై సంత్ గాడ్గేబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ సంత్ గాడ్గేబాబా స్వచ్ఛ భారత్‌పై మొట్ట మొదటగా ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. సంత్ గాడ్గేబాబా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వ పరంగా నిర్వహించాలని కోరారు. సంత్ గాడ్గేబాబా జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్‌కుమార్, లింగరాజు, వెంకటేశ్‌గౌడ్, చైతన్య, రేణుక పాల్గొన్నారు.

ఘనంగా మహాపడి పూజ

బడంగ్‌పేట, ఫిబ్రవరి23: మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న శ్రీశ్రీశ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవస్థానంలో ద్వాదశ జ్యోతిర్లింగ శివస్వాముల మహాపడి పూజ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. శివయ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలన్నారు. గంగారం తండా సర్పంచ్ వీరనాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు పాల్గొన్నారు.

మహాపడి పూజ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ అనితా రెడ్డి

సీఐ రామకృష్ణకు శుభాకాంక్షలు

హయత్‌నగర్, ఫిబ్రవరి 23 : హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామకృష్ణకు హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకులు బండారి భాస్కర్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పారంద మహేశ్, నర్సింహారెడ్డి, ఉన్నారు.

పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవు

విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీపీ జ్యోతి పాండు

కందుకూరు. ఫిబ్రవరి 23 : విద్యార్థులపై అలసత్వం వహిస్తున్న ప్రిన్సిపాల్, కాంట్రాక్టరుపై ఎంపీపీ మంద జ్యోతి పాండు ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోనట్లయితే చర్యలు తీసుకోవాల్సివస్తుందని హెచ్చరించారు. మండల పరిధిలోని బైరాగిగూడ గేటు వద్ద గల గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న హాస్టల్‌ను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో ఆహారం తినడంతో గజ్జి, తామర, దురద, ఎలర్జీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. క్లీన్ చేయకపోవడం మూత్ర శాలల్లో దుర్వాసన వస్తుందని విద్యార్థులు తెలుపడంతో ఆమె ప్రిన్సిపాల్ ఎక్కడ అని ప్రశ్నించడంతో ఆయన అందుబాటులో లేరని ఇన్‌చార్జి టీచర్ చెప్పడంతో ఆమె మండిపడ్డారు. ప్రవర్తన మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మార్గం రాజేశ్ సేవలు అభినందనీయం

రాజేశ్‌కు ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి జ్ఞాపికను అందజేస్తున్న శ్రీనివాసులు

ఆర్కేపురం, ఫిబ్రవరి 23 : అనాథ విద్యార్థి గృహ నిర్వాహకుడు మార్గం రాజేశ్ సేవలు అభినందనీయమని గిద్దలూరు నగర పాలిక కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ –ప్రకాశం జిల్లా గిద్దలూరులో ప్రముఖ తొలి దశ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఉయ్యాలవాడ నరింసహారెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖ సంఘ సంస్కర్తలు, సమాజ సేవకులకు ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి జ్ఞాపికను అందజేసి సత్కరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అనాథ విద్యార్థులను చేరదీసిన రాజేశ్‌కు నర్సింహారెడ్డి జ్ఞాపికను అందజేశారు.

మహిళ ఆత్మహత్యకు కారణమైన నిందితులకు జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు: అసభ్య పదజాలంతో దూషించి మహిళ ఆత్మహత్యకు కారణమైన తల్లీకొడుకులు కొత్తపేట శ్రీధర్, జంగమ్మలకు ఏడేండ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికీ పదివేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా నాలుగో సహాయ అదనపు సెషన్స్ న్యాయమూర్తి నాగరాజు శుక్రవారం తీర్పునిచ్చారు. అదనపు పీపీ శోభారాణి కథనం ప్రకారం.. రాజేంద్రనగర్‌లోని దళితబస్తీకి చెందిన షాపురం జంగమ్మ ఇంటి పక్కనే కొత్తపేట శ్రీధర్ జంగమ్మలు నివాసం ఉంటున్నారు. అయితే 2017మే10న షాపురం జంగమ్మ భర్త కృష్ణతో కొత్తపేట శ్రీధర్,జంగమ్మలు గొడవపడి ఇటుకరాయితో కృష్ణ తల పైకొట్టారు. అనంతరం శ్రీధర్, జంగమ్మలు పరుష పదజాలంతో దూషించిగా అవమానం భరించలేని షాపురం జంగమ్మ ఇంట్లోకి వెళ్లి కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసిన అప్పటి రాజేంద్రనగర్ ఎస్ఐ రాములు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించి, తదుపరి దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులిద్దరికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

హక్కులను కాపాడే విధంగా కులగణన ఉండాలి

కాచిగూడ, ఫిబ్రవరి 23: కులగణన తీర్మానం ప్రభుత్వం అసెంబ్లీలో చేయడంపై జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు. జాతీయ బీసీదళ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడలో సామాజిక ఆర్థిక కుల సర్వేపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కులగణనతో వ్యక్తుల హక్కులను కాపాడే విధంగా ఉండి, సామాజిక సంక్షేమం కోసమే ఉపయోగించాలని సూచించారు. సర్వేపై కార్యాచరణ, విధివిధానాలపై మేధావులు, న్యాయవాదుల సలహాలను ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. బీసీదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేంద్రబాబు, మేధావుల ఫోరం కన్వీనర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

కాచిగూడ,ఫిబ్రవరి 23: అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేసిన అక్రమాలపై సీబీఐతో దర్యాప్తు చేపట్టాలని తెలంగాణ అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. రమేశ్‌బాబు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాచిగూడ తుల్జాభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు రాష్ట్రాల కోర్టుల్లో అగ్రిగోల్డ్ సంస్థపై కేసులు నడుస్తున్నప్పటికీ కంపెనీ యాజమాన్యం బినామీ ఆస్తులతో పాటు ఇతర ఆస్తులను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం త్వరితగతిన అన్ని రాష్ట్రాల బాధితులకు డబ్బులు ఇప్పించి న్యాయం జరిగే లా చూడాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బాల్‌రాజు, జయరాంరెడ్డి, ఎ. శ్రీనివాస్, రాధమ్మ, గౌరీశ్వర్, డి. శ్రీనివాస్, సత్తిరెడ్డి, శంకర్, పార్వతి, యాదగిరి, కె.వి. రాజు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

కవాడిగూడ, ఫిబ్రవరి 23: పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన గాంధీనగర్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఇన్‌స్పెక్టన్ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడకు చెం దిన కే నర్సింగ్ రావు(60) భార్య 22 ఏండ్ల క్రితం చనిపోయింది. దీంతో మనస్థాపం చెందిన అతడు శుక్రవారం ఇం ట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు సాయికుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేసుకున్నారు.

పెద్ద చెరువు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 23: మన్సూరాబాద్ పెద్ద చెరువులను కొందరు వ్యక్తులు హద్దులు మారుస్తున్నారని ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రస్తావించారు. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి చేసిన ప్రస్తావనకు స్పందించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య శుక్రవారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి మన్సూరాబాద్ పెద్ద చెరువును పరిశీలించారు. పెద్ద చెరువు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్, డీసీని కార్పొరేటర్ కోరారు. పెద్దచెరువు ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో పచ్చదనాన్ని పెంపొందించాలని.. త్వరితగతిన ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ పెద్దచెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. చెరువుపై వాకింగ్ చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాయకులు శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

పెద్ద చెరువును పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, డీసీ తిప్పర్తి యాదయ్య, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

రైలు నుంచి పడి పోస్టర్ మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 23: రైలు ఎక్కుతుండగా కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. నంద్యాలకు చెందిన జాన్ క్రీస్తుదాస్(61) పోస్టర్. సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం– 3లో కదులుతున్న ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా.. ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా

కాప్రా, ఫిబ్రవరి 23: తిరుమలనగర్‌లో డ్రైనేజీ, నీటి సరఫరా సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ జే.ప్రభుదాస్ అన్నారు. శుక్రవారం తిరుమలనగర్‌లో జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. పగిలిన డ్రైనేజీ లైన్ల మరమ్మతులతో పాటు, దెబ్బతిన్న మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు మార్చాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా పైపులైన్లు ఏర్పాటు చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. రానున్న వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ వేణుగోపాల్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్ కృషి

చర్లపల్లి, ఫిబ్రవరి 23: ఏఎస్‌రావునగర్ డివిజన్ ఏఎస్‌రావునగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ భవనంలో లయన్స్ క్లబ్, కేసరి రిజియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కట్టంగూర్ హరీశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయ న్స్ క్లబ్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్లు కృష్ణప్రసాద్, ఇన్నారెడ్డి, ప్రతినిధులు మందా సురేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణ, కృష్ణమూర్తి, డాక్టర్ లక్ష్మీమూర్తి, హరికృష్ణారెడ్డి, హేమలత,వడివేలు, కంతేటి విజయ్‌కుమార్, రమేశ్,జోన్ చైర్‌పర్సన్స్,రీజియన్ క్లబ్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీపీ సునీత అంధ్యానాయక్

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 23 : శివగంగ బ్రహ్మోత్సవాలపై ఎంపీపీ సునీత అంధ్యానాయక్ వివిధ శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, ఆరోగ్య సమస్యలపై చర్చించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో పద్మశ్రీ, మండల పంచాయతీ అధికారి రవీందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రఘు ప్రసాద్‌రెడ్డి, మిషన్‌భగీరథ ఏఈ అరుణ్, విద్యుత్‌శాఖ ఏఈ చక్రపాణి, సీఐ వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కుమార్ పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తా

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత ఈటెల రాజేందర్

వనస్థలిపురం, ఫిబ్రవరి 23 : బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని బీజేపీ ఉపాధ్యక్షుడు ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం బీఎన్‌రెడ్డినగర్‌లో విజయ్ సంకల్ప యాత్ర ప్రారంభానికి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ దేశంలో బీజేపీ పవనాలు వీస్తున్నాయన్నారు. ప్రజలంతా బీజేపీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని స్థానాలపై దృష్టి సారించామన్నారు. బీజేపీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్‌లు మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

నింబోలి అడ్డాలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, ఫిబ్రవరి 23: అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డా బస్తీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను శుక్రవారం ఉదయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీవాసులు కొన్ని రోజులుగా లోప్రెషర్ నీటి సమస్య తలెత్తుతుందని, స్పీడ్ బ్రేకర్లు, సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పెండింగ్‌లోని ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బస్తీలో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, ఓం ప్రకాశ్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, మహేశ్‌కుమార్, బబ్లూసింగ్, బబ్బి, శ్రీకాంత్‌యాదవ్, ఆంటోని, శ్రీకాంత్ ముదిరాజ్, కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.